BHARATH SAMACHAR DIGITAL

5, సెప్టెంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

గణేష్ నిమజ్జనంలో అపశృతి... ఇద్దరు స్పాట్‌డెడ్



భారత్ సమాచార్, వనపర్తి జిల్లా: రంగాపురం హైవేలో జీచుపల్లి కృష్ణానదిలో నిమజ్జనం సంతోషంగా చేసుకుని తిరిగి వెళ్తుండగా జాతీయ రహదారి రంగాపురం స్టేజి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వనపర్తి మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన 12మంది కలిసి జీచుపల్లిలో వినాయకుని నిమజ్జనం కోసం వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో సాయి, శంకర్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. యువకుల మృతితో నాచుపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

© 2025 Bharath Samachar